క్లుప్తంగా

ఐటీఐలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

సాలూరు: ప్రభుత్వ, ప్రైవేటు ఐటీఐలలో ప్రవేశాలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఐటీఐల జిల్లా కన్వీనర్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఐటీఐ.ఏపీ.జీఓవీ.ఇన్ వెబ్‌సైట్‌లో ఈ నెల 9 నుంచి వచ్చే నెల 10 వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. మరిన్ని వివరాలకు 8886789002, 9010996536 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

● సీతంపేట: స్థానిక ప్రభుత్వ ఐటీఐలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు ప్రిన్సిపాల్ ఎం.గోపాలకృష్ణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, ఎలక్ట్రానిక్ మెకానిక్, వెల్డర్, కంప్యూటర్ ఆపరేటర్ అండ్ ప్రోగ్రామింగ్ అసిస్టెంట్, డ్రెస్‌మేకింగ్‌లో సీట్లు ఖాళీగా ఉన్నాయన్నారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు వచ్చేనెల 10వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లను దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఐటీఐలో వెరిఫికేషన్ చేయించుకోవాలని తెలిపారు. వెరిఫికేషన్ చేయించుకున్న వారు మాత్రమే మెరిట్ జాబితాలో ఉంటాయని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 7569062449, 9390063881 ఫోన్ నంబర్లు సంప్రదించాలన్నారు.

టెన్త్ ఫెయిల్ విద్యార్థులకు ప్రత్యేక తరగతులు



విద్యార్థులకు సూచనలిస్తున్న డీడీ, డిప్యూటీ ఈఓ, తదితరులు

సీతంపేట: పదో తరగతిలో ఫెయిల్ అయిన విద్యార్థులకు గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. హడ్డుబంగి గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాల, మల్లి బాలుర ఆశ్రమోన్నత పాఠశాలలో బుధవారం నుంచి ప్రత్యేక తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ట్రైబల్ వెల్ఫేర్ డీడీ అన్నదొర మాట్లాడుతూ.. ఈ నెల 24 నుంచి జరిగే సప్లిమెంటరీ పరీక్షలకు ఈ కోచింగ్ ఎంతో దోహదపడుతుందన్నారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో సబ్జెక్టులను బోధించడంతో పాటు విద్యార్థుల సందేహాలను నివృత్తి చేయడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని సప్లిమెంటరీ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో డిప్యూటీఈఓ పి.నారాయుడు, ఏఎంఓ కోటిబాబు, సీఎంఓ చిరంజీవులు, జీసీడీఓ రాములమ్మ, ఉపాధ్యాయులు ఏవీ శ్రీనివాస్, సునీత తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంత ఎన్నికలకు సహకరించాలి



తుమరాడ గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎస్సై

పాలకొండ రూరల్: సార్వత్రిక ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు ప్రజలు అధికార యంత్రాంగానికి సహకరించాలని పాలకొండ ఎస్సై ఎస్.ప్రశాంత్‌కుమార్ కోరారు. మండలంలోని కొండాపురం, తుమరాడ గ్రామాల్లో బుధవారం సిబ్బందితో కలిసి పర్యటించారు. ఎన్నికల నియమావళిపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఎటువంటి అవాంచనీయ ఘటనలకు ఓటర్లు తవివ్వరాదన్నారు. ఎన్నికల వాతావరణానికి విఘాతం కలిగిస్తే కేసుల్లో చిక్కుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

గిరిజన రైతులకు పోడు పట్టాభిషేకం

- ఆర్‌ఓఎఫ్‌ఆర్ పథకం కింద పేద గిరిజనులకు భూమి పంపిణీ
- పోడుభూమిపై హక్కు పత్రాలు అందించిన ప్రభుత్వం
- అడవి బిడ్డలను అన్నదాతలుగా మార్చిన సీఎం జగన్



చిన్నారాయుడుపేటలో సాగులో ఉన్న జీడి, టేకు మొక్కలు



బక్కుపేటలో గిరిజన కుటుంబాలకు అప్పగించిన భూమి (ఫైల్)

సీతానగరం: అడవి బిడ్డలను అన్నదాతలుగా మార్చిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుంది. పోడుపట్టాల కోసం గిరిజనులు కన్న కలలను సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సాకారం చేశారు. దశాబ్దాలుగా గిరిజనుల సాగు ఆధీనంలో ఉన్న భూమిలపై వారికి సర్వహక్కులు కల్పిస్తూ పట్టాలు పంపిణీ చేశారు. భూమిలేని పేద గిరిజన కుటుంబాలకు ఆర్ఓఎఫ్‌ఆర్ పథకం కింద ఒక్కో కుటుంబానికి 0.68 ఎకరాల చొప్పున భూమి కేటాయించడంతో పాటు వాటికి సంబంధించిన పట్టాలను అందివ్వడంతో వారంతా వివిధ రకాల పంటలు సాగు చేసుకుంటూ కుటుంబంతో సంతోషంగా జీవనం సాగిస్తున్నారు. గిరిజనులకు పోడుపట్టాల పంపిణీ కోసం భూములు గుర్తించాలని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో అటవీ, రెవెన్యూ శాఖల అధికారులు మండలంలోని గుచ్చిమి బీట్ పరిధిలో ఉన్న కొండ పోరంబోకు భూములను గుర్తించారు. రేపటివలసలో 24 గిరిజన కుటుంబాలకు, గుచ్చిమిలో రెండు కుటుంబాలకు, చిన్నారాయుడుపేటలో 10 కుటుంబాలకు, బక్కుపేటలో 24 కుటుంబాలకు, నిడగల్లు, ముత్యాలుదొరవలస గ్రామాలకు చెందిన ఎస్సీ, ఎస్టీ, బీసీ కుటుంబాల్లో 218 మంది పేదరైతులకు భూములను పంపిణీ చేశారు. పట్టాలతో పాటు రైతుభరోసా కూడా వర్తింప చేయడంతో వారంతా వివిధ రకాల పంటలు సాగుచేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నారు.

జగనన్నకు రుణపడి ఉంటాం..



దశాబ్దాల కాలంగా భూములను సాగుచేస్తున్నా.. పట్టాలు లేకపోవడంతో బ్యాంకులో పంటరుణాలు ఇచ్చేవారు కాదు. సాగు పెట్టుబడులకు ప్రైవేటు వ్యక్తుల వద్ద అధిక వడ్డీలకు అప్పులు చేయాల్సి వచ్చేది. జగనన్న ప్రభుత్వం వచ్చాక మాకు పోడుపట్టాలు ఇచ్చారు. వాటిని బ్యాంకులో పెట్టి రుణాలు పొందగలుగుతున్నాం. రైతుభరోసా కూడా వస్తోంది. సంతోషంగా పంటలు సాగు చేసుకుంటున్నాం. మా కుటుంబమంతా జగనన్నకు రుణపడి ఉంటాం.

– ముగడ నాగభూషణరావు, చిన్నరాయుడుపేట, సీతానగరం మండలం

జగనన్న మా ఆవేదన తీర్చారు



ఎన్నో ఏళ్లుగా పోడుభూముల్లో పంటలు సాగు చేస్తున్నా.. భూమిపై మాకు హక్కు లేకపోవడంతో ఎంతో మదనపడేవాళ్లం. జగనన్న ప్రభుత్వం రాకతోనే దశాబ్దాల కాలంగా మేము పడుతున్న ఆవేదనను తీర్చింది. మా సాగు ఆధీనంలో ఉన్న భూములపై మాకు హక్కు పత్రాలు అందజేశారు. ఆ పత్రాలపై బ్యాంకులు పంట రుణాలు ఇస్తుండటంతో పాటు ప్రభుత్వం రైతుభరోసా కింద ఆర్థిక సాయం అందించడంతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా పంటలు సాగు చేసుకున్నాం.

– ఎస్ శ్రీనివాస పాత్రుడు, రైతు, నిడగల్లు, సీతానగరం మండలం

సీఎం జగన్‌తోనే పథకాల కొనసాగింపు



ఎన్నికల ప్రచారంలో వృద్ధురాలిని ఆప్యాయంగా పలకరించి, ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని కోరుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి రాజన్నదొర

- ఎన్నికల ప్రచారంలో వైఎస్సార్ సీపీ సాలూరు ఎమ్మెల్యే అభ్యర్థి, డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర

మెంటాడ: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రంలోని సంక్షేమ పథకాలు కొనసాగింపు సాధ్యమని వైఎస్సార్ సీపీ సాలూరు ఎమ్మెల్యే అభ్యర్థి, డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని పిట్టాడ, మెంటాడ, కొంపంగి, చల్లపేట, ఇద్దనివలస, మీసాలపేట, పోరాం గ్రామాల్లో బుధవారం పర్యటించిన ఆయనకు ఆయా గ్రామాల ప్రజలు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికీ వెళ్లిన ఆయన ఈ ఐదేళ్లలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమం వివరించారు. రాష్ట్రం, రాష్ట్రంలోని ప్రజలు అన్నివిధాలా బాగుండాలన్నదే జగనన్న తపన అని, ఆ దిశగా ఆయన ఐదేళ్ల పాలన కొనసాగిందన్నారు. సచివాలయాల ద్వారా ప్రజల వద్దకే ప్రభుత్వ సేవలు తీసుకురావడంతో పాటు గ్రామస్తుల మౌలిక సదుపాయాలను తీర్చేలా అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. మరోవైపు అన్ని వర్గాల్లోని ప్రజలకు లబ్ధి జరిగేలా కుల, మత, రాజకీయ పార్టీలకు అతీతంగా పథకాలు అందజేశారన్నారు. ప్రజలకు ప్రభుత్వం చేస్తున్న మంచిని చూసి ఓర్వలేకనే ప్రతిపక్షాలు, ఎల్లోమీడియా లేనిపోని ఆరోపణలతో ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నాయన్నారు. ఎన్నికల వేళ మోసపూరిత హామీలతో ఇంటింటికీ వస్తున్న టీడీపీ కూటమి నేతలను నమ్మవద్దన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఎన్నికల్లో ఇచ్చిన ప్రతీ హామీని నెరవేర్చిన జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపించాలన్నారు. ఈ నెల 13వ తేదీన జరిగే ఎన్నికల్లో ప్రతిఒక్కరూ ఎమ్మెల్యే, ఎంపీ ఓట్లు రెండూ ఫ్యాన్ గుర్తుకే వేసి, ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న తనను, ఎంపీగా పోటీ చేస్తున్న తనూజా రాణిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ కుంభా రవిబాబు, రిటైర్డ్ ఇంటెలిజెన్స్ ఎస్పీ శశిభూషణరావు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచార ర్యాలీలో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాజన్నదొర

మళ్లీ వచ్చేది వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమే..



ములగలో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి జోగారావు



ఎన్నికల ప్రచారంలో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి జోగారావు, పార్టీ నాయకులు

- సంక్షేమం, అభివృద్ధి కొనసాగాలంటే జగనన్న మరోసారి సీఎం కావాలి
- ఎన్నికల ప్రచారంలో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అలజంగి జోగారావు

పార్వతీపురంటౌన్: ప్రజా మద్దతుతో మళ్లీ గెలిచి నిలిచేది వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమేనని ఆ పార్టీ పార్వతీపురం ఎమ్మెల్యే అభ్యర్థి అలజంగి జోగారావు అన్నారు. మండలంలోని డోకిశీల, చెలంవలస, డెప్పివలస, గెంగిగెడ్డ, ములక్కాయవలస, కొత్తవలస, తెలునాయుడువలస, ములగ, కృష్ణపల్లి గ్రామాల్లో బధవారం ఎన్నికల ప్రచారం చేపట్టారు. తమ గ్రామానికి విచ్చేసిన జోగరావుకు స్థానిక నాయకులు, గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. అనంతరం ర్యాలీగా ఇంటింటికీ వెళ్లి పేదలకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేసిన మంచిని వివరించారు. గత ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న ప్రతీ హామీని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో ఈ ప్రభుత్వం అమలు చేసిందన్నారు. సంక్షేమ పథకాలతో పేదల జీవితాల్లో సంతోషాలు నిండాయన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయం, మహిళా సాధికారతకు ప్రభుత్వం ప్రధాన్యత ఇస్తూ అన్ని రంగాల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. ప్రజలకు చేసిన మంచే ఆయన్ను మళ్లీ ముఖ్యమంత్రిని చేస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి కొనసాగాలంటే మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాలన్నారు. గడపగడపకు వెళ్లి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా, తనూజారాణిని ఎంపీగా భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టిడ్కో చైర్మన్ జమ్మాన ప్రసన్నకుమార్, పార్టీ మండల అధ్యక్షుడు బొమ్మి రమేష్, ఎంపీపీ మజ్జి శోభారాణి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో పలువురి చేరిక



పార్టీలో చేరిన వారికి కండువాలు వేసి ఆహ్వానిస్తున్న రంగునాయుడు

మక్కువ: మండలంలోని కొయ్యానపేట పంచాయతీకి చెందిన పలు కుటుంబాలు బుధవారం వైఎస్సార్‌సీపీలో చేరాయి. గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు కొయ్యాన కాశీవిశ్వనాథం సోదరుడు, విశ్రాంత ఉపాధ్యాయుడు కొయ్యాన మన్మథరావుతో పాటు, పూడి అప్పలనాయుడు, పోల సత్యనారాయణ, గొట్టాపు చిరంజీవి, రెడ్డి లక్ష్మణరావు, పోరాల త్రినాథలు వైఎస్సార్‌సీపీలో చేరిన వారిలో ఉన్నారు. వారందరికీ పార్టీ మండల అధ్యక్షుడు మావుడి రంగునాయుడు కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. జగన్‌మోహన్‌రెడ్డిని రెండోసారి సీఎంను చేసేందుకు మనమంతా కలసికట్టుగా పనిచేయాలని రంగునాయుడు కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

నవధాన్యాల సాగుతో అధిక దిగుబడులు

కొమరాడ: ప్రకృతి వ్యవసాయంలో భాగంగా సాగు చేసే నవధాన్యాలతో భూసారం పెరిగి, అధిక దిగుబడులు వస్తాయని ప్రకృతి వ్యవసాయం ఎస్ఎఫ్ఏ ఆర్.శ్రీనివాస్ తెలిపారు. మండలంలోని గంగరేగువలస గ్రామంలో నవధాన్యాల కిట్లు రైతులకు బుధవారం పంపిణీ చేశారు. నేలలో నవధాన్యాలు వేసుకోవడం ద్వారా జీవవైవిధ్యం బాగుంటుందని, నేలలో నీటినిల్వ సామర్థ్యం పెరుగుతుందని, నేలకు మేలు చేసే సూక్ష్మజీవులు, రైతుమిత్రగా పేరొందిన వానపాములు పెరిగి నేలసారవంతమవుతుందన్నారు. తద్వారా పంటలు బాగా పండుతాయన్నారు. నవధాన్యాలు వేసిన 45 రోజుల్లో నేలలో నవధాన్యాల మొక్కలను కలియదున్నాలన్నారు. కార్యక్రమంలో మండల యాంకర్ ఎస్.ప్రసాద్, రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

జోరుగా ప్రచారం

సార్వత్రిక ఎన్నికల పోలింగ్‌కు సమయం దగ్గరపడుతుండడంతో అభ్యర్థులు ప్రచారంలో జోరు పెంచారు. పార్వతీపురం, సాలూరు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు బుధవారం విస్తృతంగా ప్రచారం చేపట్టారు. ఇంటింటికీ వెళ్లి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమం, అభివృద్ధిని వివరిస్తున్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను ఏవిధంగా మోసం చేశారో గుర్తుచేశారు. కూటమి హామీలు బూటకమి, వాటిని నమ్మి మోసపోవద్దని సూచించారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

– సాక్షి నెట్‌వర్క్



సాలూరు: 21వ వార్డులో ప్రచారం చేస్తున్న జేసీఎస్ కన్వీనర్ గిరిరఘు, తదితరులు



బలిజిపేట: వంతరాంలో ఇంటింటా ప్రచారం చేస్తున్న తూర్పుకాపు కార్పొరేషన్ చైర్మన్ శ్రీకాంత్, నాయకులు



సాలూరు: 20వ వార్డులో ఎన్నికల ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకుడు పిరిడి రామకృష్ణ, తదితరులు



సాలూరు: 8వ వార్డులో ప్రచారం చేస్తున్న మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ జర్జాపు దీప్తి, తదితరులు



సాలూరు రూరల్: నెలిపర్తిలో ఎన్నికల ప్రచారానికి ర్యాలీగా వెళ్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు



సాలూరు రూరల్: పెదపదంలో ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుపై ఓటువేయాలని ఓటర్లను అభ్యర్థిస్తున్న జిల్లా గ్రంథాలయ చైర్‌పర్సన్ రెడ్డి పద్మావతి



సీతానగరం: ఫ్యాన్ గర్తుపై ఓటు వేయాలని ప్రచారం చేస్తున్న నీలకంఠాపురం కార్యకర్తలు



పాచిపెంట: కొండతాడూరులో ఎన్నికల ప్రచారం చేస్తున్న సర్పంచ్ చింత సీతయ్య



మక్కువ: శాంతేశ్వరంలో రాజన్నదొరకు మద్దతుగా ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మావుడి సోదరులు



సీతానగరం: చినబోగిలిలో ఇంటింటి ప్రచారం చేస్తున్న స్థానిక సర్పంచ్ కె.రాధ, ఎంపీటీసీ జి.బుజ్జి, పార్టీ కార్యకర్తలు